

అక్రమ అరెస్టులు దారుణం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

పశుసంవర్ధక శాఖలో ఖాళీ పోస్టుల భర్తీ చేసి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని విజయవాడలో శాంతియుతంగా నిరసన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను, అభ్యర్థులను అక్రమ అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, అన్నారు. సోమవారం జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, క్లస్టర్ విధానం రద్దు చేయాలని అధికారులకు, మంత్రులకు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. సమావేశంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, డి.ఎం.ఓబులేసు పాల్గొన్నారు.



జగ్జీవన్ 'జ్యోతి'కి కత్తిరింపులు!

జగ్జీవన్‌జ్యోతి పథకం కత్తిరింపులకు గురైంది. గత టిడిపి ప్రభుత్వం 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే ఎస్‌సి, ఎస్‌టిలకు ఉచితంగా విద్యుత్‌ను సరఫరా చేసిన సంగతి తెలిసిందే. గతేడాది తలెత్తిన ఆర్థిక ఇక్కట్ల నేపథ్యంలో వైసిపి ప్రభుత్వం కత్తిరింపులకు శ్రీకారం చుట్టింది. ఉమ్మడి వైఎస్‌ఆర్ జిల్లాలోని దళిత కాలనీలు, తాండాల్లోని వినియోగదారులు గుర్తించే సర్వేను పూర్తి చేసిన అనంతరం వేలాది మంది దళితుల విద్యుత్ సర్వీసులను మొండిచేయి చూపించింది. ఫలితంగా జిల్లాలోని వేలాది మంది ఎస్‌సి, ఎస్‌టి కుటుంబాల్లో జగ్జీవన్‌జ్యోతి కొడిగట్టిన నేపథ్యంలో కథనం..

జిల్లాపై రూ.12.74 కోట్ల భారం?

ఉమ్మడి జిల్లాలో 1.12 లక్షల కనెక్షన్లు

ప్రజాశక్తి - కడపప్రతినిధి

జిల్లాలో కడప, రాజంపేట, రాయచోటి, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల డివిజన్లు న్నాయి. వీటి పరిధిలోని 20 సబ్ డివిజన్లలో 1.12 లక్షల ఎస్‌సి, ఎస్‌టి విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే ఎస్‌సి, ఎస్‌టిలకు జగ్జీవన్‌జ్యోతి పథకం కింద పలువురికి ఉచిత విద్యుత్ ప్రయోజనం లభిస్తోంది. ప్రభుత్వం గతేడాది నుంచి జగ్జీవన్‌జ్యోతి పథకం ప్రయోజనాలను దళితవాడలు, దళిత కాలనీలకు మాత్రమే వర్తింపజేయాలని నిర్ణయించినట్లు సమాచారం. ఫలితంగా జిల్లాలోని పట్టణ శివార్లలో జీవనం సాగిస్తున్న లక్షలాది మంది ఎస్‌సి, ఎస్‌టి వినియోగదారులను ఉన్నతాదాయం కలిగిన వారి జాబితాలో చేర్చి సుమారు మూడు నుంచి ఐదు రకాల ఛార్జీలను వసూలు చేస్తుండ డం ఆందోళన కలిగిస్తోంది.

ఈ ఏడాది జూన్ నెలాఖరులోపు సర్వేను పూర్తి చేసింది. జిల్లాలో ఆరు డివిజన్ల పరిధిలోని ప్రొద్దుటూరు 20,796, మైదుకూరు డివిజన్ పరిధిలో 21,456, కడప డివిజన్లో 12,123, రాజంపేట డివిజన్లో 20,774 అత్యధికంగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. జగ్జీవన్‌జ్యోతి స్కీమ్ నిర్వహణపై సర్వే చేసిన అనంతరం పూర్తిస్థాయి బిల్లుల వసూలు చేస్తోంది. పెట్రో, గ్యాస్, విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలను పెంచుతూ సామాన్యులపై భారాలు మోపుతోంది. ఫలితంగా నిత్యావసరాల ధరలు పెరిగి నిరసనలు మిన్నంటిన నేపథ్యంలో జగ్జీవన్‌జ్యోతి పథకం నిబంధనల పేరుతో భారం మోపడం విమర్శలకు ఆస్కారాన్ని కలిగిస్తోంది.



ఉమ్మడి వైఎస్‌ఆర్ జిల్లాలోని తొమ్మిది మున్సిపాలిటీలు, కార్పొరేషన్లో నివసించే దళితులకు జగ్జీవన్‌జ్యోతి పథకం దూరమైంది. పట్టణ శివారు ప్రాంతాల్లో ఉన్న దళిత కాలనీలకు వర్తించడం లేదని తెలుస్తోంది. ఫలితంగా జిల్లాలోని 1,1,215 ఎస్‌సి, ఎస్‌టి కనెక్షన్లు కలిగిన విద్యుత్ వినియోగదారులపై రూ.12.74 కోట్లు భారం పడనుంది. గతేడాది నుంచి దళిత విద్యుత్ సర్వీసుల కుదింపులకు గురైన నేపథ్యంలో రూ.3.47 కోట్లు మాత్రమే భారాన్ని భరి స్తున్నట్లు తెలు స్తోంది. ఈలెక్కన రూ. 8.26 కోట్లు మేర వసూలు చేస్తున్నట్లు ఓ అంచనా. జగ్జీవన్‌జ్యోతి పథకం నిబంధనల ప్రకారం దళిత తాండాలు, దళిత కాలనీలకు మాత్రమే వర్తింపు పేరుతో పట్టణ ప్రాంతాలకు లోపల, వెలుపల ఉండే దళితులు నష్టపోతున్నారు. ఎపి ట్రాన్స్‌కో ఎస్ఇ రమణ ఫోన్‌లో సంప్రదించగా జగ్జీవన్‌జ్యోతి పథకం కింద సర్వే చేసిన మాట వాస్తవమేనని, ఎంతమంది అనర్హులుగా తేలారో చూడాల్సి ఉందని పేర్కొనడం గమనార్హం.

విద్యుత్ రంగంలో కార్పొరేట్ల దోపిడీ ఆపకపోతే

భవిష్యత్తు అంధకారమే

- భారాలపై మరో విద్యుత్ ఉద్యమం తప్పదు
- బాదుడు ఆగాలంటే.. ప్రజా పోరు సాగాలి

ప్రజాశక్తి - బద్వేలు

పెంచిన విద్యుత్ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసం హరించుకోవాలని, విద్యుత్ రంగంలో కార్పొరేట్ల దోపిడీ ఆపకపోతే భవిష్యత్ అంధకారమే అవుతుందని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. సామాన్యులపై భారాలు ఆపకతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని, బాదుడు ఆగాలంటే ప్రజాపోరు సాగాల్సిన అవసరమెంతైనా ఉందని చెప్పారు. పెరిగిన విద్యుత్ ఛార్జీల బాదుడుకు నిరసనగా సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ ఎడిఇ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అన్వేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్‌ను పేదలకు దూరం చేస్తున్నాయని, వేసవిలో సైతం ఉక్కపోత నుంచి ఉపశమనం పొందడానికి విద్యుత్ వాడుకోవాలంటే భయ పడే దుస్థితి ఏర్పడిందని చెప్పారు. పేదల సంపాదనలో అత్యధిక భాగం విద్యుత్ బిల్లులకే సరిపోతుందని వాపో యారు. ముఖ్యమంత్రి పెరిగిన విద్యుత్ బిల్లులపై మౌనం దాల్చడం శోచనీయన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు సంక్షేమ పథకాలు లబ్ధి తమ గొప్పతనం అని చెప్పుకొని తిరుగుతూ, పన్నుల భారాలు, ధరల బాదుడు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఆదానీ స్మార్ట్ మీటర్ల కంపెనీ ప్రారంభించడం, స్మార్ట్ మీటర్లు పెట్టాలని మోడీ ఆదేశించడం, జగన్ ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల టెండర్లు పిలవడం ఇవన్నీ అదాని కంపెనీకి ప్రజల సొమ్మును ధారాదత్తం చేసే కుట్రలో భాగమేనని చెప్పారు. విద్యుత్ బిల్లులు, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను కొల్లగొ డుతున్నారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో అధిక రేట్లకు విద్యుత్ కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అవినీతికి పాల్పడుతుందని, పేదలపై విద్యుత్ భారాలు మోపుతూ ప్రజలను బలిచ ేస్తోందని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా బాదుడే బాదుడని విమర్శించిన జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ దోపిడీపై సమా ధానం చెప్పాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రజలను బెదిరించి పన్నులు వసూలు చేస్తోందని, పెనాల్టీలు గుంజుతూ అభివృద్ధిని విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బాదుడుపై ప్రజలు తిరుగుబాటు చేసి, కార్పొరేట్ల దోపిడీకి అడ్డుకట్ట వెయ్యాలని, ప్రభుత్వ అవినీతిని నిగ్గదీయాలని, ఐక్యతతో ప్రజలు ఉద్య మించాలని విద్యుత్ సంస్కరణలపై సిపిఎం , వామపక్షాలు నికరమైన పోరు సాగిస్తున్నాయని, ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి కె.శ్రీను, కార్యదర్శి వర్గ సభ్యులు పఠాన్ చాంద్‌బాష, ఎస్. ప్రవీణ్ కుమార్, పట్టణ కమిటీ సభ్యులు ఇరగదిండ్ల రమణయ్య, షేక్ మస్తాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, శాఖ కార్యదర్శి కోడూరు చిన్నయ్య, మొలకాని శ్రీనివాసులు, సుబ్బరాయుడు, కైరున్ బీ, పార్టీ సభ్యులు బల్లి ఓబయ్య, గానుగ పెంట వెంకటసుబ్బయ్య, సగిలి రాయప్ప, గంప సుబ్బరాయుడు, గొడుగునూరు రాజగోపాల్, కాకర్లబాబయ్య, శుభ క్రిష్ణ, మరియమ్మ, బీబీ పాల్గొన్నారు.



బద్వేల్: ఎడిఇ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న ప్రజలు, సిపిఎం నాయకులు

పోరుమామిళ్ల టౌన్ : విద్యుత్ ఛార్జీల పేరుతో కార్పొరేట్ల జేబులు నింపుతూ ప్రజలపై పెను మోపుతున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఎన్. భైరవ ప్రసాద్ అన్నారు .సోమవారం పోరుమామిళ్లలోని విద్యుత్ ఏడి భవనం దగ్గర సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో వాడుకున్న విద్యుత్‌కు మళ్లీ యూనిట్‌కు 20 పైసలు, 2021 మే నెలలో వాడిన విద్యుత్‌కు మరో 20 పైసలు, 2023 ఏప్రిల్ లో పాడిన కరెంటు 40 పైసలు కలిసి మొత్తం 80 పైసలు చొప్పున జనం నెత్తిన భారమేశారన్నారు. ఇప్పటికే ట్రూ అప్, సర్దుబాటు ఛార్జీల పేరుతో అల్లాడుతున్న ప్రజానీకంపై మరో భారం వేయడం దారుణమని వాపోయారు. వెంటనే వైసిపి ప్రభుత్వం పెంచిన ఛార్జీలను తగ్గించాలని లేనిపక్షంలో 2000 సంవత్సరంలో టిడిపికి పట్టిన గతే వైసిపి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. అనంతరం విద్యుత్ సబ్ ఇంజినీర్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గౌసియా బేగం, సభ్యులు రవి, శ్రీనివాసులు, బీబీ, లక్ష్మమ్మ, మున్ని, షరీఫ్, సయ్యద్ పీరా పాల్గొన్నారు. **కలసపాడు :** పెంచిన విద్యుత్ భారాలను వెంటనే తగ్గించాలని కెవిపిఎస్ సభ్యులు డి. ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కలసపాడు మండలంలోని విద్యుత్ అధికారి బ్రహ్మానంద రెడ్డికి ప్రజలు, రైతుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం వెంటనే విద్యుత్ బకాయిలు తగ్గించకపోతే, ఉద్యమాలు తప్పవని వారు తెలియజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, సుదర్శన్, హుస్సేన్ పీరా పాల్గొన్నారు.



పోరుమామిళ్ల : ధర్నాచేస్తున్న ప్రజలు, సిపిఎం నాయకులు,

హత్య కేసులో ఆరుగురు అరెస్టు

ప్రజాశక్తి - కడపఅర్బన్

నగరంలోని సంధ్య సర్కిల్ వద్ద పట్టపగలు జరిగిన వైసిపి నాయకుడు శ్రీనివాసులరెడ్డి హత్య కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి అన్బురాజన్ తెలిపారు. సోమవారం పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపార లావాదేవీలే హత్యకు కారణంగా తెలిసిందన్నారు. అరెస్టు అయిన వారిలో పెండ్లిమర్రి మండలం, కొండూరుకు చెందిన మోపూరి ప్రతాప్‌రెడ్డి, కడప సాయిపేట చెందిన మెరువ శ్రీనివాసులు, పాత కడపకు చెందిన కల్లూరు సురేష్ కుమార్ అలియాస్ ఫ్రాన్సిస్, పిఎస్ నగర్‌కు చెందిన హరిబాబు, శంకరాపురానికి చెందిన కోనేరు వెంకటసుబ్బయ్య, పాత కడపకు చెందిన పత్తూరు భాగ్యరాణి ఉన్నారని తెలిపారు. జిల్లాలో శాంతి భద్రతకు విఘాతం కల్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కేసును సత్వరమే ఛేదించిన కడప డిఎస్‌పి షరీఫ్, సిఐలు నాగరాజు, అశోక్‌రెడ్డి, ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, సిబ్బందిని అభినందించారు. సమావేశంలో డిఎస్‌పి షరీఫ్, సిఐలు నాగరాజు, అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



నిందితులను మీడియా ఎదుట హాజరుపరిచి మాట్లాడుతున్న ఎస్‌పి

ఇళ్ల నిర్మాణ పనుల్లో పురోగతి ముఖ్యం

కడప : జిల్లాలో జగనన్న హౌసింగ్ కాలనీల నిర్మాణ పనుల్లో పురోగతి సాధించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో కలెక్టర్, జెసి జి.గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఓ గంగాధర్ గౌడ్, హౌసింగ్ పీడీ కృష్ణయ్యతో కలిసి జగనన్న హౌసింగ్ కాలనీల్లో గృహ నిర్మాణ పనుల పురోగతిపై ఆర్డీవోలు, నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి అధికారులు, హౌసింగ్ అధికారులు, ఇంజినీర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పేదలకు ఇళ్ళు పథకంలో భాగంగా చేపడుతున్న గృహ నిర్మాణ పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో కడప, బద్వేలు, పులివెందుల, జమ్మలమడుగు ఆర్‌డిఓలు ధర్మ చంద్రారెడ్డి, వెంకట రమణ, వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.

సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని ప్రతిష్టించాలి

కడప : సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని బైపాస్ సర్కిల్లో ప్రతిష్టించేందుకు అనుమతులు జారీ చేయాలని కోరుతూ సోమవారం బిసి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాగరాజు ఆధ్వర్యంలో కలెక్టర్ విజయ్ విజయ్ రామరాజును కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయుని, సంఘసేవకురాలు, దేశం గర్వించదగ్గ మహిళా, సంఘసంస్కర్త, బీసీల ఆశాజ్యోతి అయిన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను కడప నగరంలో ఆర్టీసీ బస్టాండ్- అప్సర రోడ్డు బైపాస్ సర్కిల్ మూడు రోడ్ల సెంటర్లో ప్రతిష్టించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ముఖ్య ఒక సలహాదారు సుంకేసుల ఖాదర్బాషా పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు


వల్లూరు : పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని న్యాయవాది భారవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కోట్లూరు గ్రామం నుంచి పుష్పగిరి వరకు నాలుగు కిలోమీటర్ల మేర 800 మొక్కలు నాటే కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేవ ఆధ్వర్యంలో కోట్లూరు సర్పంచ్ చిన్న పుల్లయ్య టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ఆరంభించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ గిరి ప్రదర్శనలో భాగంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా కొండ చుట్టూ మొక్కలు నాటాలని పీడీ భూషణ్ రెడ్డికి లేఖ అందించడంతో ఆయన వెంటనే స్పందించి ఉపాధి చట్టం ద్వారా పనులు కల్పించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎపిఓ పార్థసారథి టెక్నికల్ అసిస్టెంట్ ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ మధుసూదన్ వెంకటసుబ్బయ్య రిటైర్డ్ డిఎఫ్ఓ శ్రీనివాసులు పుష్పగిరి క్షేత్ర ధర్మ పరిరక్షణ సేన సభ్యులు జగన్ మోహన్ రెడ్డి, వెంకటేష్ ,వెంకటసుబ్బయ్య ఈశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

'కెవి' సమస్యలు పరిష్కరించాలని వినతి

కడప అర్బన్ : కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తల్లిదండ్రులు కోరారు. సోమవారం కలెక్టరేట్ స్పందనలో జెసి గణేష్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ ఆర్‌టిసి అధికారులు పూర్తిస్థాయిలో బస్సులు నడిపేవిధంగా చూడాలని కోరారు. బస్‌పాస్‌లు ఇవ్వకుండా తీవ్రమైన జాప్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కెవిలో మున్సిపల్ వాటర్ కనెక్షన్, ల్యాండ్ ఫోన్ అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌టిసి, కెవి ప్రిన్సిపల్‌లో సమస్యలపై మాట్లాడతానని జెసి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు జితేంద్ర, శివరాం, దివాకర్, కరుణాకర్, చినబాబు, లక్ష్మీకర్, గీత, హిరణ్మయి, అమృత పాల్గొన్నారు.

మా భూమి స్వాధీనం చేయండి సారూ..!

కడప అర్బన్ : సి.కె.దిన్నె మండలం, మామిళ్ల పల్లె పొలం సర్వే నంబరు 39లో ఉన్న తమ భూములను ఎటువంటి విచారణ లేకుండా తహశీల్దార్ ప్రభుత్వ భూమిగా నమోదు చేశారని, ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని తమ భూమి ఇప్పించాలని బాధితులు గునిశెట్టి హరిప్రసాద్, వంటేరు శ్రీనివాసరావు కోరారు. సోమవారం నగరంలోని కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ అనుభవంలో ఉన్న భూమికి 1 - బి నమూనా ఇవ్వకుండా స్థానిక రాజకీయ నాయకులతో లాలూచిపడి ప్రభుత్వ భూమిగా నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు వంశపారంపర్యంగా ఇవ్వాల్సి ఉండగా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు న్యాయం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న బాధితులు

యువ లాయర్లకు ఆర్థిక చేయూత : కలెక్టర్

ప్రజాశక్తి - కడప

కొత్తగా న్యాయవాద వృత్తిని చేపట్టిన యువ లాయర్లకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'వైఎస్ఆర్ లా నేస్తం' పథకం ఎంతో ఆర్థిక చేయుతను అందివ్వడంతో పాటు న్యాయవాద వృత్తిలో నిలదొక్కుకునేందుకు ఎంతో ఉపయోగపడుతోందని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2023-24 సంవత్సరానికి సంబంధించి మొదటి విడతగా 5 నెలల (ఫిబ్రవరి-జూన్ వరకు) 'లా నేస్తం' నిధులను బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుంచి కలెక్టర్‌తోపాటు జెసి గణేష్ కుమార్ హాజరయ్యారు. విసి ముగిసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ లా డిగ్రీ తీసుకున్న తర్వాత తొలి మూడేళ్ల న్యాయవాదిగా స్థిరపడేందుకు 'లా నేస్తం' కింద ఇచ్చే స్టైఫండ్ వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. 5 నెలలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా ఒక్కరికి రూ.5 వేల చొప్పున 136 మందికి రూ.6,80,000 మంజూరైందన్నారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, గవర్నమెంట్ ప్లీడర్ శివశంకర్ రెడ్డి, బార్ అసోసియేషన్ సభ్యులు, లబ్ధిదారులైన లాయర్లు పాల్గొన్నారు.

ఎంటిఎస్ అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - కడప అర్బన్

సిఎం జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు నేషనల్ మిషన్ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ (ఎంటిఎస్) అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరిని రెగ్యులర్ చేయాలని పేర్కొన్నారు. జెఎసి ప్రతినిధులతో చర్చించి ఇచ్చిన జిఓ నంబరు 60 ప్రకారం వేతనాలు, 2022, నవంబర్ నుంచి అరియర్స్ వెంటనే చెల్లించాలని తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు ఒకే కేడర్, ఒకే జీతం అమలు చేయాలని కోరారు. హెచ్‌ఆర్ పాలసీ,హెల్, జనరల్ ఇన్సూరెన్స్ అమలు చేయాలని పేర్కొన్నారు. ఎన్‌హెచ్‌ఎం-హెచ్‌ఆర్ సెల్ , గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒప్పంద బదిలీలకు అవకాశం కల్పించాలని చెప్పారు. సమస్యలు పరిష్కరించకుంటే దశలవారి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అప్పటికీ స్పందించకపోతే ఆగస్టు ఒకటి నుంచి ఏక్షణమైన విధులు బహిష్కరించి నిరవదిక సమ్మె నిర్వహిస్తామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య అదనపు అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, ఉద్యోగులు షరీఫ్, సుహాసిని, ఉమాదేవి, షబానజ్మి, లక్ష్మిదేవి, రీతురాణి, సల్మా, సుప్రజ, బేబిరాణి, వైలెట్, అమ్ములమ్మ, సుమత్, సృజన, జీవనజ్యోతి, రమాదేవి పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న మనోహర్

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం : యుటిఎఫ్

కడప అర్బన్ : జాతీయ నూతన విద్యా విధానాన్ని అమలు చేసేసాకుతో జిఒ 117 అమలు చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను కుదించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, ఈ ప్రమాదాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ్‌కుమార్, పాలెం మహేష్‌బాబు పిలుపు నిచ్చారు. సోమవారం యుటిఎఫ్ భవన్‌లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఒ నంబరు 117 అమలు చేస్తూ 3,4,5 తరగతులను కిలోమీటర్ పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో విలీనం చేశారని పేర్కొన్నారు. పథకాల పేరుతో ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని పేర్కొంటూనే మరో పక్క ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలకు పాల్పడుతున్నారని చెప్పారు. జిఒ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు వై.రవికుమార్, జిల్లా కార్యదర్శి చెన్నయ్య, నాయకులు కిరణ్‌కుమార్, పవన్‌కుమార్, కంచిరెడ్డి గోపీనాథ్, భాస్కర్‌రెడ్డి, కృష్ణయ్య, ఈశ్వరరావు పాల్గొన్నారు.

బిజెపి ఆరోపణలు అర్థరహితం : వైసిపి

ప్రజాశక్తి - కడప

బిజెపి నాయకులు అర్థం పర్థం లేకుండా వైసిపి ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి నాయకులు సత్యకుమార్, ఆదినారాయరెడి, సి.ఎం. రమేష్ ముఖ్యమంత్రిపై, ప్రభుత్వంపై విమర్శలు చేయడం దారుణం అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరిపోయే రమేష్ ,ఆదినారాయణ రెడ్డికి వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించే నైతిక అర్హత లేదన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఇంగ్లీష్ రాదని చెప్పడం వారిని అవమానించడమేనన్నారు. పార్టీలు మారి వారు తమను తాము అభివృద్ధి పరుచుకున్నారే తప్ప జిల్లాకు చేసింది శూన్యమన్నారు. ఎన్ని విమర్శలు చేసినా ప్రజలు వారిని నమ్మే పరిస్థితి లేదన్నారు . బిజెపికి రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అఫ్జల్‌ఖాన్



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రభుత్వ వైద్యశాలకు వాటర్ ప్లాంట్ వితరణ

ప్రజాశక్తి-బద్వేల్

కీ.శే.రాచపూడి నాగభూషణం ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారులు రాచపూడి వెంకట సాయికృష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా వారి కుటుంబ సభ్యులు మినరల్ వాటర్ ప్లాంట్, 3 వాటర్ ఫ్రీజర్లను రోగుల సౌకర్యార్థం సీమాంక్ ప్రభుత్వ వైద్యశాలకు బహుకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా, అడా చైర్మన్ సింగ సాని గురు మోహన్, మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి తదితర ప్రముఖ నాయకుల చేతుల మీదుగా సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి మాట్లాడుతూ రాచపూడి నాగభూషణం సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి ప్రజా సంక్షేమ కార్యక్రమాలలో ముందుండేవారన్నారు. తండ్రి బాటలోనే నడుస్తూ వారి కుమారులు పేదల సౌకర్యార్థం ప్రభుత్వ వైద్యశాలకు మినరల్ వాటర్ ప్లాంట్ (ఆర్వో ప్లాంట్) ఇవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయికృష్ణ మాట్లాడుతూ తమ తండ్రి ద్వితీయ వర్ధంతి సందర్భంగా సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 2.5 లక్షల విలువ చేసే మినరల్ వాటర్ ప్లాంట్, మూడు వాటర్ ఫ్రీజర్లు అందజేశామన్నారు. ప్రతి గురువారం పట్టణంలో దాదాపు 300 మందికి అన్నదానం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రాంప్రసాద్, సిబ్బంది, డైరెక్టర్లు, చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, నీటి సంఘం శివయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుబ్బారెడ్డి, నోబుల్ శంకర్ రెడ్డి, డిస్ ప్రతాప్, గానుగపెంట రమేష్ బాబు, గోపవరం మల్లికార్జున రెడ్డి, గోపవరం సర్పంచ్ వెంకటసుబ్బయ్య, అనిల్,బిజ్జం రమణ, ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు కె వి సుబ్బారావు, కొండపల్లి సుబ్బారావు, మునగా చలమయ్య, మనగా పద్మనాభం పాల్గొన్నారు.

పాస్టర్లు సమస్యలను పరిష్కరించాలి

కడప : పాస్టర్ల సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా అధ్యక్షులు మల్లం విజయభాస్కర్ కోరారు. సోమవారం ప్రకాష్ నగర్ బేతనీయ మందిరంలో ఆంధ్రప్రదేశ్ పాస్టర్స్ ఫెడరేషన్ కడప జిల్లా నగర మండల కమిటీల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం క్రైస్తవ పాస్టర్ల సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 5200 మంది ఉన్నారని. రెండో విడత దరఖాస్తు చేసుకున్నవారు 3200 మంది ఉన్నారని. తెలిపారు గౌరవేతన కోసం క్రైస్తవ పాస్టర్లు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ పాస్టర్లు గుర్తించి సహాయం అందించాలన్నారు.

మాదక ద్రవ్యాలతో జీవితం చిత్తు

ప్రజాశక్తి - కడప

మాదకద్రవ్యాలకు యువత దూరంగా ఉండి తమ ఆరోగ్యాన్ని కాపా డుకోవాలని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి. విశ్వనాథరెడ్డి సూచించారు. జిల్లా యువజన సర్వీ సుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో సోమవారం కడప నగరంలోని సుమన్ కోచింగ్ సెంటర్‌లో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వి నియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఎంఫోర్స్‌మెం ట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ ఏ డ్రగ్ నైనా వాడకూడని విధంగా వాడితే అది డ్రగ్ ఎబ్యూజ్ కిందకే వస్తుంది అన్నారు. దీని వల్ల ఆరోగ్యం పాడవుతుందని చెప్పారు. కుటుంబ సభులతో ప్రేమానుబంధాలుతగ్గిపోతాయి, ఆర్థిక ఇబ్బందులు మొదలవుతాయని పేర్కొన్నారు. స్టెప్, మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు మాట్లాడుతూ స్టెప్ కార్యాలయంద్వారా యువతకు అవగాహన కలిపించే కార్యక్రమాలు చాలా జరుగుతున్నాయి అని తెలిపారు. కార్యక్రమంలో 110 మంది శిక్షణ పొందుతున్న విద్యా ర్థులతో పాటు, కోచింగ్ సెంటర్ సిబ్బంది, స్టెప్ సిబ్బంది జి. వి. సుబ్బారావు, జి. నాగ శ్రీను పాల్గొన్నారు. **వల్లూరు :** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి విద్యను అభ్యసించాలని ఎర్రగుంట్ల ఎసిబి సిఐ సురేష్ రెడ్డి తెలిపారు. సోమవారం మం డలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యా ర్థులకు మత్తు పదా ర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రతి విద్యార్థీ మంచి స్నేహాన్ని కలిగి ఉండి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శశిధర్, పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విశ్వనాథరెడ్డి

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

పోరుమామిళ్ల : ఎఫ్‌సిఎన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడం ఆనందకరమని రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మహబూబ్ నగర్ పాఠశాల మెయిన్ పాఠశాలలో పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదవాలనే సదుద్దేశంతో విద్యార్థులకు ఎఫ్‌సిఎన్ వ్యవస్థాపకులు నోటు పుస్తకాలు ఇవ్వడం సంతోషకరమన్నారు. వ్యవస్థాపకులు చిత్తా థామస్ రెడ్డి ఏరువా గీతాకు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, వైస్ సర్పంచ్ రుద్రవరం ప్రసాద్, ఎంఇఒ రత్నస్వామి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


రాములమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

పోరుమామిళ్ల : మండలంలోని రామయపల్లె దళితవాడకు చెందిన కారు జయరాములు సతీమణి రాములమ్మ ఐదు రోజుల కిందట అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోరుమామిళ్ల మండల తెలుగు యువత అధ్యక్షుడు సీత బాలాజీ మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధైర్య పడవద్దని మీ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని భరోసా కల్పించారు

సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీ

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. సోమవారం పులివెందులలోని సీఎం క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజల వినతులను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ దేశంలోనే ఏ సిఎం చేయని సంక్షేమ పథకాలను వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టారన్నారు. దేశంలోనే ఎపి అభివృద్ధిలో ముందంజలో ఉందన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణాలు, విద్యార్థులకు అమ్మఒడి, వైయస్సార్ విద్యా దీవెన, రైతులకు వైయస్సార్ రైతు భరోసా వంటి పథకాలను అమలు చేస్తున్నారన్నారు. 2024లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో మళ్లీ వైసిపిని గెలిపించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమస్యల పరిష్కారానికి ఎంపీ హామీ ఇచ్చారు.



సమస్యలు తెలుసుకుంటున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

ముఖ్యమంత్రి జిల్లాలో శాంతిభద్రతలు కరువు

- కాంగ్రెస్ రాష్ట్ర మీడియా సమన్వయకర్త జానకి రామకృష్ణ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌రెడ్డి సొంత జిల్లా కడపలోనే శాంతి భద్రతలు కరువయ్యాయని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా సమన్వయకర్త జానకి రామకృష్ణ తెలిపారు. ఆ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ ఇసుక, మట్టి మాఫియా చెలరేగిపోతున్నాయని ఆరోపించారు. ఇటీవల ఒంటిమిట్ట మండలంలో రెవెన్యూ సిబ్బందిపై మట్టి మాఫియా దాడికి యత్నించిందన్నారు. కడపలో వైసిపికి చెందిన వ్యక్తి దారుణహత్యకు గురయ్యారన్నారు. గడచిన నాలుగేళ్ళల్లో దాదాపు 90 హత్యలు జరిగాయన్నారు. వీటన్నిటి వెనుక ప్రభుత్వ అవినీతి, అసమర్థత, అధికార దుర్వినియోగం ఉన్నాయనే విషయం చాలా స్పష్టంగా అర్థమవుతోందన్నారు. మరోసారి వైసిపి అధికారంలోకి వస్తే బడుగు బలహీన, పేద, మధ్య తరగతి, దళిత వర్గాల ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ అసమర్థ పాలనను కేంద్ర ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నెలకొని, అభివృద్ధి చెందాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. జరగాలంటే అది కేవలం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని పేర్కొన్నారు.

వర్షపునీరు పోయేందుకు అడ్డంకులను తొలగించాలి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

పట్టణంలో పలుచోట్ల వర్షం నీరు పోయేందుకు అడ్డుగా ఉన్న వాటిని తొలగించాలని పురపాలక ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. సోమవారం ఆయన అధికారులతో వార్డు పర్యటనలో భాగంగా గోపివిహార్ వీధి, నగరిగుట్టలో పర్యటించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ కాలనీ నుండి మొదలుకొని తూర్పు ఆంజనేయ స్వామి గుడి వద్ద వరకు వర్షపు నీరు పోవు పెద్ద కాలువలో బాత్‌రూమ్ పైపులు వదిలిన ఇంటి యజమానులకు రెండు నెలల క్రితమే సదరు పైపులను తొలగించి, ఇంటి ముందు గల చాంబర్లకు కనెక్షన్ ఇచ్చుకోవాలని నోటీసులు ఇచ్చి మరీ చెప్పామన్నారు కానీ ఇంతవరకు ఎవరూ స్పందించలేదన్నారు. రెండు రోజుల్లోపు ఇంటి ముందు గల చాంబర్లకు కనెక్షన్లు ఇచ్చుకోకపోతే అలాంటి పైపులకు డమ్మీలు వేస్తామని తెలిపారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్‌కుమార్, ఇంజినీర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రతి వాహనదారుడు, ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీసుస్టేషన్ ఆవరణలో ట్రాఫిక్ నిబంధనలపై ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటోలు ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేయడం వల్ల ప్రజలకు చాలా ఇబ్బందులు ఉన్నాయన్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపినా, అధికలోడ్‌తో వెళ్లినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాల నడిపితే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా సర్వే

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

కుష్టువ్యాధి నిర్మూలనే లక్ష్యంగా ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు జ్యోష్న తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ కుష్టువ్యాధి లక్షణాలు కనిపించేందుకు మూడు నుంచి అయిదేళ్లు పట్టవచ్చునని తెలిపారు. వ్యక్తి శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చర్మంపై పొడలు, నరాలు లావుగా మారడం, చేతులు కాళ్ల నరాల్లో తిమ్మిర్లుగా అనిపించడం, చేతులు పాదాల్లో పుండ్లు ఏర్పడడం, కళ్లు పూర్తిగా మూయలేకపోవడం వంటి లక్షణాల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఇంటింటి సర్వేను ఎఎన్ఎంలు ఈనెల 26 నుండి జులై 16వ తేదీ వరకు నిర్వహిస్తారని తెలిపారు. కుష్టు రోగులకు ఉచితంగా మందులు అందిస్తామన్నారు. వ్యాధి లక్షణాలు ఉంటే స్వీయ పరీక్ష చేయించుకోవాలని కోరారు. పిహెచ్‌సి సూపర్వైజర్ ఓబులేసు పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : పులివెందులలోని భాకరాపురంలో సోమవారం కుష్టు వ్యాధి నివారణ ఇంటింటి సర్వేను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జీవన్‌కుమార్, కౌన్సిలర్ రాజశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లు, ఎఎన్ఎంలు ఇంటింటా తిరిగి సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో పులివెందుల మండల పరిధిలోని ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

పెద్దకొమెర్లలో భూపేష్ పర్యటన

ప్రజాశక్తి - మైలవరం

టిడిపి ప్రభుత్వంతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని టిడిపి జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్చార్జి భూపేష్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పెద్దకొమెర్లలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, నాయకులు రాయల్ కిరణ్, ఇల్లూరి వెంకటరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయవాది చిన్న మృతికి పలువురి సంతాపం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

పట్టణ పరిధిలోని మహాత్మానగర్‌లో నివాసం ఉంటున్న ప్రముఖ న్యాయవాది పేర్ల చంద్రశేఖర్‌రెడ్డి అలియాస్ చిన్న(50) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయన చాలా కాలంగా కమలాపురం, ప్రొద్దుటూరు న్యాయస్థానాల్లో న్యాయవాదిగా ఉన్నారు. అందరికీ సుపరిత వ్యక్తి కావడంతో పెద్ద సంఖ్యలో ప్రముఖులు ఆయన మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు. లాయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు లాయర్లు, జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు మల్లు గోపాల్‌రెడ్డి, విశ్వ భార్గవ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పేర్ల శివారెడ్డి తనయుడు మాజీ సర్పంచు గోపీనాథ్‌రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు, నాయకులు నివాళులర్పించారు.

రజకుల దుస్తులు కాల్చివేత : రూ.3 లక్షలు నష్టం

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

మండల పరిధిలోని చిలమకూరు గ్రామంలో రజకులు ఉతికేందుకు ఉంచిన దుస్తులను సోమవారం తెల్లవారుజామున కాల్చిన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. రజకులు పలు కుటుంబాల నుండి దుస్తులను సేకరించి దోబీఘాట్ వద్ద గదిలో ఉంచారు. గ్రామంలోని సాయి బాబా గుడి సమీపంలోని దోబీఘాట్ వద్ద సోమవారం తెల్లవారుజామున బహిర్భూమికి వెళ్లిన వ్యక్తి అవి కాలిపోతూ ఉండడం గమనించాడు. స్థానికులను పిలిచి ఆర్పుటకు ప్రయత్నం చేయగా అప్పటికే దాదాపు 15 కుటుంబాల వారి దుస్తులు కాలిపోయాయి. వీటి విలువ దాదాపు రూ.3లక్షలు అని రజకులు వాపోయారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి వారితో మాట్లాడి తక్షణమే సంఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసు అధికారులకు సూచించారు.

ఉప్పవాగు పూడికతీతకు మోక్షమెన్నడో..!

- వర్షాకాలంలో పలు కాలనీలు మునక

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

మైదుకూరు మున్సిపాలిటీ 20వ వార్డు పరిధిలో ఉండే ఉప్పవాగు పూడికతో నిండిపోయింది. ఈ పనులు చేపట్టేదెన్నడని ఆ ప్రాంత పలుకాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంక పూడిక, జమ్ముతో నిండి పోయింది. దీంతో వర్షాకాలం జోసఫ్‌పేట, వెంకటసుబ్బయ్య కాలనీ, చెంచుకాలనీ, ఇందిరమ్మ కాలనీ, సుందరయ్య కాలనీలు నీట మునుగు తున్నాయి. ఆయా కాలనీల్లోని ఎస్‌సి, ఎస్‌సి, బిసి, మైనార్టీ తదితర ప్రజలు స్థిరనివాసం ఏర్పరచుకుని ఉన్నారు. వీరంతా చిరు వ్యాపారం, కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తు న్నారన్నారు. ఈ కాలనీల మధ్యలో ఉప్పు వాగు ప్రవహిస్తోంది. కొన్నేళ్లుగా ఈ వాగులో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికే వర్షపు నీరు కాలనీల్లోకి చేరుతుంది. ఈ సమ స్యను సిపిఎం నాయకులు పలుమార్లు అధికారుల దృష్టికి వినతి పత్రం రూపంలో తీసుకెళ్లారు. సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ఆధ్వ ర్యంలో ఉప్పవాగును పరిశీలించి స్థానిక ప్రజలతో కలిసి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కూడా గతంలో నిర్వహించారు. ఇటీవల సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మునిసిపల్ కమిషనర్ రంగ స్వామికి పూడికతీత పనులు చేపట్టాలని కాలనీవాసులతో కలిసి వినతి పత్రం అందజేశారు. గతేడాది భారీ వర్షానికి వంకలోని నీటి ప్రవాహానికి సామాన్లు, నిత్యా వసర వస్తువులు కొట్టుకుపోయిన సంఘ టనలున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికా రులు స్పందించి ఉప్పవాగులో పూడికతీత పనులు చేపట్టాలని ఆయా కాలనీ ప్రజలు కోరు తున్నారు.



జమ్ముతో నిండిన ఉప్పవాగు



వర్షం వస్తే కాలనీల పరిస్థితి (ఫైల్‌ఫొటో)

నానా అవస్థలు పడుతున్నాం

సుందరయ్య కాలనీలో అయిదేళ్లుగా గుడిసెలు వేసుకొని ఉంటున్నాం. కాలనీకి సమీపంలోని వంక పూడికతో ఉండడం వల్ల వర్షం వస్తే నీరు పూర్తిగా కాలనీలోకి వస్తుంది. ఈ పరిస్థితుల్లో జాగారం చేయాల్సి వస్తోంది. నీరు ఇళ్లలోకి వచ్చి సామాన్లు తడుస్తున్నాయి. సొంత ఇళ్లను నిర్మించుకునే ఆర్థిక పరిస్థితులు లేకపోవడంతో గుడిసెలోనే జీవనం సాగిస్తున్నాం. అధికారులు తమ సమస్యలను గుర్తించి వర్షపు నీరు రాకుండా చూడాలి.

- లక్ష్మీ, సుందరయ్య కాలనీ, మైదుకూరు

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవిస్తున్నాం

వర్షం వస్తే ఇంటి చుట్టూ నీరు నిలుస్తోంది. విష పురుగులు చుట్టుముడతాయేమోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నాం. గతేడాది వర్షపు నీటిలో గుడిసెలు మునిగి సామాన్లు తడిసిపోయాయి. ప్రభుత్వం తమ కాలనీలో వర్షపు నీరు నిలువకుండా చర్యలు చేపట్టి ఆదుకోవాలి.

- కళావతి, సుందరయ్య కాలనీ

పూడికతీత పనులు వెంటనే చేపట్టాలి

ఉప్పవాగు పూడికతీత పనులు వెంటనే ప్రారంభించాలి. ఈ వాగు పలు కాలనీల మధ్య పోతోంది. కొన్నేళ్లుగా పూడికతీత పనులు చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికి కూడా పైభాగంలోని వర్షపు నీరు కాలనీలను మునకకు గురిచేస్తోంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించాలి.

- జి.శివ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

వ్యాధులపై అప్రమత్తత అవసరం

- చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ చంద్రశేఖర్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

వాతావరణం మారింది. వేసవికాలం నుండి చలికాలంలోకి అడుగిడపోతున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో చిన్నపిల్లల్లో వ్యాధులు సోకే ప్రమాదం ఉంది. పిల్లలు జబ్బుల బారిన పడకుండా అవ సరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శిశు వైద్య నిపుణులు డాక్టర్ పివి చంద్రశేఖర్ తెలిపారు. శిశు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. వర్షాల వల్ల వైరల్ ఇన్ఫెక్షన్‌తో పిల్లలకు వ్యాధులు వస్తాయ న్నారు. ఆర్ఎస్‌వి వల్ల పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరం వస్తుందన్నారు. ఇవి పిల్లల నుండి ఇతరులకు.. వారి నుండి పిల్లలకు సోకే ప్రమాదం ఉందన్నారు. పాఠశాలలు పునః ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా వ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వర్షాలు పడుతుండడంతో అక్కడక్కడ నీటి నిల్వలుంటాయన్నారు. నీరు నిల్వ ఉన్నచోట దోమలు చేరుతాయన్నారు. దోమకాటు వల్ల మలేరియా, డెంగీ వ్యాధులు వస్తాయన్నారు. ఇవి కాకుండా చిన్న పిల్లకు అస్తమా, అలర్జీ సోకుతుందన్నారు. ఈ పరిస్థితుల్లో నివారణోపాలు తెలుసుకోవాలన్నారు. చలికి బయటి ప్రాంతాల్లో పిల్లలను తిప్పకూడదని సూచించారు. వర్షానికి తడవకుండా చూసుకోవాలన్నారు. చిన్నపిల్లల నుండి పెద్దల వరకు భోజనానికి ముందు, మలవిసర్జన అనంతరం చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. దోమతెరలు వాడాలన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ముఖ్యంగా ఇళ్లల్లో, పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూడాలన్నారు. నిల్వ ఉంచిన ఆహారం, ఫ్రిజ్‌లోని ఆహార పదార్థాలను వాడకూడదన్నారు. పిల్లలను శీతల పానీయాలు, ఐస్‌క్రీంలకు దూరంగా ఉంచాలన్నారు. చిన్నపిల్లలకు కోడిగుడ్డు, పాలు వంటి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి ఏడాది వరకు (నవ జాతాశిశువులు) శిశువులను చాలా జాగ్రత్తగా అపురూపంగా చూసుకోవాలన్నారు. పొద్దెక్కిన అనంతరం ఒక్క పూట స్నానం చేయించాలన్నారు. చల్లదనం తగలకుండా వెచ్చని వాతావరణంలో ఉంచాలన్నారు. కాటన్ దుస్తులతో చుట్టూ చుట్టి ఉంచాలన్నారు. నవజాతా శిశువుల స్థాయి నుండి సుమారు 2 ఏళ్ల వరకు తల్లి పాలు బిడ్డకు చాలా శ్రేష్ఠమన్నారు. తల్లిపాల కన్న పోతపాలు తాగే పిల్లలకు జలుబు, దగ్గు, జ్వరం వంటి జబ్బులు త్వరగా సోకుతాయన్నారు. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లలకు వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు.



విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎస్ఇబి సిఐ బి.లలితాదేవి

ప్రజాశక్తి - చాపాడు(మైదుకూరు)

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్ఇబి సిఐ బి.లలితాదేవి సూచించారు. సోమవారం మైదుకూరు శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ ఎస్‌బి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎస్ఇబి సిఐ బి.లలితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు అలవాటు పడినవారు తమ జీవితాలను చేతులారా నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యా యులు సూచించిన జాడలో నడవాలని సూచించారు. మత్తు పదార్థాల గురించి ఏదైనా సమాచారం తెలిస్తే 14500 ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఇబి ఎస్ఐ వరుణ్‌కుమార్, ఎస్ఐ రమణయ్య, పోలీస్ సిబ్బంది, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ బి.కళ్యాణ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **చాపాడు :** డ్రగ్స్ వాడకానికి విద్యార్థులు దూరంగా ఉండాలని మైదుకూరు రూరల్ సిఐ నరేంద్రరెడ్డి సూచించారు. స్థానిక సిబిఐటి కళాశాలలో సోమవారం విద్యార్థులకు డ్రగ్స్ వాడకంతో కలిగే పరిణామాలు-తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.శ్రీనివాసులరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొ న్నారు. **పులివెందుల రూరల్ :** మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై యువత అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి వినోద్‌కుమార్, ఎన్‌ఫోర్స్ మెంట్ సిఐ సిఐ రామాంజనేయులు, లయోలా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ అమల్‌రాజు, ఎస్ఐలు హుస్సేన్, సత్యనారాయణ తెలిపారు. కడప జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జిల్లా అధికారి కె.ప్రవీణ్‌కుమార్, అడిషనల్ ఎస్‌పి సూచన మేరకు స్థానిక లయోల డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో ప్రపంచ మాదకద్రవ్యాల దినోత్సవం, అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివ రించారు. కార్యక్రమంలో యువత మాదక ద్రవ్యాలు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రతిజ్ఞ చేశారు. **వేంపల్లె :** చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. సోమవారం స్థానిక అక్షర మహిళా జూనియర్ కళాశాల ఆవరణలో మాదక ద్రవ్యాల నియంత్రణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అక్షర మహిళ కళాశాల కరస్పాండెంట్ విజయభారతి, అధ్యాపకులు పాల్గొన్నారు. **ముద్దనూరు :** మాదక ద్రవ్యాలకు బానిసలైతే జీవితం నాశనం అవుతుందని సిఐ నరేష్‌బాబు, స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్స్‌పెక్టర్ చెన్నారెడ్డి తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

విద్యుత్ బాదుడుపై మరో ఉద్యమానికి సమాయత్తం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

జగన్, మోడీ పాలనలో సర్వం బాదుడేనని, అభివృద్ధిని విస్మరించి, ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్ల సేవలో పాలకులు తరిస్తున్నారని అఖిలపక్ష నేతలు ధ్వజమెత్తారు. విద్యుత్ ఛార్జీల పెంపు, ట్రూ ఆప్ ఛార్జీలు రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిరసిస్తూ సోమవారం స్థానిక ఆర్డీఒ కార్యాలయం నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు. విద్యుత్ శాఖ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. సిపిఎం కార్యదర్శి వీరనాల శివనారాయణ, చేనేత ఐక్యవేదిక జాతీయ ఉపాధ్యక్షులు కాటా రామదాసు, న్యాయవాది భూతమాపురం సుబ్బారావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బిర్రు నెల్సన్, ఎంఆర్పిఎస్ నాయకులు మునిస్వామి, నరసింహులు, సమ సమాజ సమితి నాయకులు వెంకటస్వామి, ఆల్ ఎస్సీ ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మంత్రి శ్రీను, బుడగ జంగం జిల్లా అధ్యక్షులు నల్లప్ప, మాల మహానాడు రాయలసీమ కార్యదర్శి పోన్న తోట జయచంద్ర, చేనేత ఐక్యవేదిక దక్షిణ భారత కన్వీనర్ కొండప్ప మానవతావాదుల సంఘం సంతోష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్, ఆర్ఎస్ఓ నాయకులు లింగమయ్య మాట్లాడారు. నాలుగేళ్లలో జగన్ ప్రభుత్వం ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, చందు, ఎల్లయ్య, సంజీవరాయుడు, ముని కుమార్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.



ర్యాలీగా వెళుతున్న అఖిలపక్షం నాయకులు

ఐసిఎల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని సుందరయ్య నగర్‌లో ఇండియా సిమెంట్స్ లిమిటెడ్ కర్మాగారం ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఐసిఎల్ కర్మాగారం వైస్ ప్రెసిడెంట్ మారి ముత్తు ఈ మొబైల్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని వినాయక డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రొద్దుటూరు సహకారంతో నిర్వహిస్తున్నామన్నారు. మొబైల్ వైద్య శిబిరాన్ని పట్టణంలోని పలు ప్రాంతాల్లో వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెచ్‌ఆర్ హెడ్ నాగిరెడ్డి, డాక్టర్ సురేష్‌రెడ్డి, ఐసిఎల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌మనోజ్‌ఖన్నా, జెజిఎం వెంకటేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, రవి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక స్పందన

జమ్మలమడుగు రూరల్ : సమస్యల పరిష్కారానికి చక్కటి వేదిక స్పందన కార్యక్రమమని మండల ప్రత్యేకాధికారి డి.వెంకటరామిరెడ్డి అన్నారు. పి.బొమ్మేపల్లి సచివాలయంలో సర్పంచు జి.రామనాథ్‌రెడ్డి అధ్యక్షతన స్పందన నిర్వహించారు. గ్రామ వైసిపి నాయకుడు ప్రతాప్‌రెడ్డి అధికారులకు ఉపయోగంలో లేని ప్రాంతంలో ఇంటి పట్టాలు ఇచ్చారని, అందులో ఒక్క లబ్ధిదారుడు కూడా ఇల్లు కట్టుకొనేందుకు ఇష్టపడడంలేదన్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంబవరం లే అవుట్‌లో ఇంటి పట్టాలు ఇవ్వాలని వినతిపత్రం ద్వారా కోరారు. తహాశీల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ వినతిపత్రాన్ని ఉన్నత అధికారులతో సమీక్షించి త్వరలో మీకు విషయం తెలియజేస్తామన్నారు. అధికారులు పాల్గొన్నారు.

అధికారులు స్పందించాలి

ప్రజాశక్తి - దువ్వూరు

మండల కేంద్రమైన స్థానిక సచివాలయం పరిధి-2లో క్రిస్టియన్ కోటర్స్‌లో సోమవారం ఉదయం ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కాలనీలో ఉన్న సమస్యలను స్థానికులు వివరించారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే వాటిని పరిష్కరిస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. కాలనీలో సిమెంట్ రోడ్లు వీధి దీపాలు సరిగ్గా లేవని, తమకు ఇక్కడ వర్షం వస్తే చాలా ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. వెంటనే సిమెంట్ రోడ్డు వేయాలన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి, మైదుకూరు సిఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రాఘవేంద్రరెడ్డి, ఎంపిపి కానాల జయచంద్రరెడ్డి, జడ్‌పిటిసి కృష్ణయ్య, ఇరగంరెడ్డి శంకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, బొంతపల్లి వెంకటసుబ్బారెడ్డి, అధికారులు పాల్గొన్నారు



సమస్యలు వింటున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

త్వరలో దువ్వూరు బస్టాండ్ నిర్మాణం

మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బస్టాండ్ నిర్మాణం త్వరలో చేపడుతామని ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి తెలిపారు. దువ్వూరు పోలీసు క్వార్టర్స్‌లో బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేస్తామని సోమవారం ఎమ్మెల్యే విలేకరుతలకు తెలిపారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలి

ప్రజాశక్తి - ఖాజీపేట

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న ఎఎన్ఎంలు, సిహెచ్‌ఒలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు చేరుకోవాలని మండల నోడల్ పర్సన్ ఎ.రమేష్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ ఎస్.ముబీన్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి ఆయన తగు సూచనలు చేశారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై ఎక్కువ ప్రాధాన్యత నిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే కిషోర బాలబాలికల్లో చైతన్యం కలిగించాలన్నారు. డిపిఎంఒ డాక్టర్ శశిభూషన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులకు టీకాలు క్రమం తప్పకుండా వేయాలన్నారు. కార్యక్రమంలో డిపిఎం కె.నారాయణ, మండల ఆరోగ్య విస్తరణ అధికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూషణం, సిహెచ్‌ఒ వెంకటసుబ్బమ్మ, ఆశా నోడల్ పర్సన్ అరుణకుమారి, సూపం వైజర్స్ శోభన్‌బాబు, కృష్ణప్రియ, వైద్య సిబ్బంది, సిహెచ్‌ఒలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

అంకితభావంతో పనిచేస్తే లక్ష్యాలు సాధించవచ్చు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేస్తే లక్ష్యాలు సాధించవచ్చు అని పాడా ప్రత్యేక అధికారి అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పాడా కార్యాలయంలో ఎంఏవోలు, ఏఏవోలు, ఎంహెచ్‌వోలు, హార్టికల్చర్ ఆఫీసర్స్, ఏడీ అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పీఎం కిసాన్, ఇ-క్రాప్, ఫర్టిలైజర్ సేల్ తదితర వాటిలో ఎక్కువ కృషి చేసిన ఆర్‌బీకేల అగ్రికల్చర్ అసిస్టెంట్స్ స్వాతి (బ్రాహ్మణపల్లె), సాయిప్రసన్న(వేంపల్లి), ఎస్.హుస్సేన్ (వెలిదండ్ల)కు అనిల్‌కుమార్‌రెడ్డి మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఏడీ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎరువులు, విత్తనాలు కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఉద్యానశాఖ హెచ్‌వో రాఘవేంద్రరెడ్డి, అకౌంట్స్ ఆఫీషర్ నీలకంఠారెడ్డి పాల్గొన్నారు.

పోస్టులు భర్తీ చేసే వరకు ఉద్యమం : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రాష్ట్రంలో పశు సంవర్తక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేసి, క్లస్టర్ విధానాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం ఆగదని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజ్ తెలిపారు. ఆ మేరకు విజయవాడలో శాంతియుతంగా నిరసన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను, ఆనిమల్ హస్బెండరి అసిస్టెంట్ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. స్థానిక కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అధికారులకు, మంత్రులకు వినతిపత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన వారిని బేషరత్తుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : రాష్ట్రంలో పశు సంవర్ధకశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి క్లస్టర్ విధానాన్ని రద్దు చేయాలని విజయవాడలో శాంతియుతంగా నిరసన చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులను, ఆనిమల్ హస్బెండరీ అసిస్టెంట్ అభ్యర్థులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు టి.ఎల్లయ్య అన్నారు. సోమవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సంజీవరాయుడు, మునికుమార్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లు, డివైడర్లకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లెలోని రోడ్డు వెడల్పులో భాగంగా సిమెంటు రోడ్లు, డివైడర్లులకు, డ్రెయినేజీ సెంటర్ లైటింగ్ కోసం రూ.13కోట్ల 50 లక్షల నిధులను సిఎం జగన్‌రెడ్డి మంజూరు చేసినట్లు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి చెప్పారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో, గండి రోడ్డులో రోడ్డు వెడల్పు పనుల్లో భాగంగా డ్రెయినేజీ సెంటర్ లైటింగ్ వేస్తున్నట్లు చెప్పారు. నిధులు మంజూరుకు కృషి చేసిన ఎంపీ అవినాష్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు టౌన్

ఇంటికో మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఖలందర్ సూచించారు. సోమవారం నగరంలో ఖలందర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటింటికి ఒక మొక్క నాటుకోవడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు.

ఆర్‌టిసి డిఎంగా రామకృష్ణారెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

పులివెందుల ఆర్‌టిసి డిఎంగా ఇక్కడ పనిచేస్తున్న ఉమామహేశ్వర్‌రెడ్డి విశాఖపట్నం బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మైదుకూరు డిఎం రామకృష్ణారెడ్డి ఇక్కడికి వచ్చారు. ఆయన సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్‌టిసి డిపోను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

డ్రిప్ పరికరాలతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

డ్రిప్ పరికరాల ద్వారా అధికదిగుబడులు సాధించవచ్చునని ఎపిఎం, ఐపియం, ఐడిసి పావని, యంఐఎఒ ఎస్.మౌలాలి పేర్కొన్నారు. సోమవారం ఉదయం పులివెందుల మండలం యర్రబల్లి కొత్తపల్లిలోని నాగమల్లారెడ్డి, సర్పంచు నాగ ప్రసాద్ తోటలను, పలువురు రైతులతో కలిసి అరటి తోటలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైతులకు సూచనలిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు డ్రిప్ పరికరాలను అందిస్తోందన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాల్లో స్ప్రింక్లర్స్‌ను అంది స్తున్నామన్నారు. దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే డ్రిప్ పరికరాలు అంది స్తామన్నారు.